www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
ఆదివారం | 09 | నవంబర్ | 2025
పేజీలు : 7

## 16న కొత్తగూడెంలో మెగా జాబ్‌మేళా

- మరిన్ని కంపెనీలు పాల్గొనేలా కృషి
- ఐదు వేల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఏర్పాట్లు
-కొత్తగూడెం ఎంఎల్‌ఎ కూనంనేని



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ఈనెల 16న కొత్తగూడెం క్లబ్‌లో సింగరేణి సంస్థ సౌజన్యంతో మెగా జాబ్ మేళాను నిర్వహించబోతున్నామని, ఈ జాబ్ మేళాను కొత్తగూడెం నియోజకవర్గ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివ రావు కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ తొలూత 65 కంపెనీలు జాబ్‌మేళాలో పాల్గొనేందుకు ఆహ్వానించామని, మరిన్ని కంపెనీలు శిబిరంలో పాల్గొనేవిధంగా కృషి చేస్తున్నామని అన్నారు.
ఐదువేల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా జాబ్ మేళా మిగతా 2లో..

# శతాబ్ది ఉత్సవ ముగింపు సభకు విస్తృత ప్రచారం

-ఇంటింటికి సందేశం
-గ్రామ గ్రామాన సభలు, సమావేశాలు
-త్వరలో ప్రారంభం కానున్న జాతాలు, ప్రత్యేక కళా రూపాలు







**ప్రజాపక్షం/ ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత వసంతాల ముగింపు సంబరాలు డిసెంబర్ 26న ఖమ్మంలో జరగనున్న విషయం విధితమే. 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో సిపిఐ ఆవిర్భావించగా 2024 డిసెంబర్ 26 నుంచి సిపిఐ శత వసంత ఉత్సవాలు దేశ వ్యాప్తంగా జరుగుతున్నాయి. కాన్పూర్‌లో ప్రారంభమైన ఉత్సవాలు 10 మాసాలుగా దేశ వ్యాప్తంగా ప్రతి రోజు ఏదో ఒక ప్రాంతంలో ఉత్సవాలు జరుగుతూనే ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో శతాబ్ది ఉత్సవ ముగింపు సభ జరగనుండగా ఈ సందర్భంగా జరిగే బహిరంగ సభకు లక్షలాది మందిని సమీకరించాలని కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా సమితి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని పనిచేస్తున్నాయి. ఇప్పటికే ముగింపు సభ సమాచారాన్ని గ్రామ గ్రామానికి, ఇంటింటికి మిగతా 2లో..

## నిందితులను పట్టుకోవడంలో
# ప్రభుత్వం విఫలం



**ప్రజాపక్షం/ ఖమ్మం/ చింతకాని :** సిపిఎం నేత సామినేని రామారావు హత్య కేసులో నిందితులను గుర్తించడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని దీనికి హోంమంత్రిగా రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రిగా ఉండి ఈ నియోజక వర్గానికి ప్రాతినిథ్యం వహిస్తున్న మల్లు భట్టివిక్రమార్క బాధ్యత వహించాలని సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యుడు బివి రాఘవులు తెలిపారు. తొమ్మిది రోజులైన హత్య కేసు మిగతా 2లో..

-ప్రకటనలు కాదు నిందితులను పట్టుకోండి
-సామినేని సంస్మరణ సభలో బివి రాఘవులు
-రాజకీయ కుట్రలో భాగమే
సామినేని హత్య : తమ్మినేని
-సంస్మరణ సభలో పాల్గొన్న జాన్‌వెస్లీ, సిపిఐ నేత బాగం తదితరులు

## ఏజెన్సీలో
# రాష్ట్ర కబడ్డీ పోటీలు ఎంతో ఆనందం



**ప్రజాపక్షం/పినపాక:** పినపాక మండలం ఈ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో అట్టహాసంగా రాష్ట్ర స్థాయి అండర్ 17 బాల బాలికల కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి. పోటీలను పినపాక నియోజకవర్గ ఎంఎల్‌ఎ పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, డిఇఓ నాగలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పది జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారుల చేత గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మిగతా 2లో..

-పాఠశాలల అండర్ 17, 69వ కబడ్డీ పోటీలు ప్రారంభం
-ముఖ్య అతిథిగా హాజరైన ఎంఎల్‌ఎ పాయం
-నేషనల్ స్థాయి కబడ్డీ పోటీలు త్వరలోనే జరుగుతాయి
- కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్

# శతాబ్ది ఉత్సవ ముగింపు సభకు విస్తృత ప్రచారం



(మొదటిపేజీ తరువాయి)

చేరవేస్తున్నారు. సిపిఐ కార్యకర్తలు, నాయకులు బృందాలుగా ఏర్పడి కరపత్ర ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. వాల్ రైటింగ్ ద్వారా డిసెంబర్ 26 ప్రదర్శన, బహిరంగ సభ సందేశాన్ని తెలియజేస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా యావత్ సిపిఐ నాయకత్వం బహిరంగ సభ ప్రచార కార్యక్రమంలో నిమగ్నమైంది. గ్రామస్థాయిలో సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఒక దఫా మండల స్థాయి సమావేశాలను పూర్తి చేశారు. సిపిఐ ఆహ్వాన సంఘ ప్రధాన కార్యదర్శులు బాగం హేమంతరావు, ఎస్కె సాబీర్‌పాషా, కోశాధికారి దండి సురేష్, కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, ఖమ్మంజిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, పలువురు రాష్ట్ర సమితి సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రచార కార్యక్రమాలను సమన్వయం చేస్తున్నారు. రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు నిరంతరం ఉమ్మడి జిల్లా బాధ్యులతో మాట్లాడుతూ బహిరంగ సభ, ప్రదర్శన జయప్రదం కోసం దిశా నిర్దేశం చేస్తున్నారు. ఈనెల 21న రాష్ట్ర స్థాయి జాతా ఖమ్మం జిల్లాలో పర్యటించనుంది. ఖమ్మం జిల్లా నుంచి నాలుగు విభిన్న మార్గాలలో, విభిన్న ప్రాంతాలలో భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్ర, పోరాట విజయాలు తెలియజేస్తూ జాతాలను నిర్వహించనున్నారు. ఖమ్మం జిల్లా ఉద్యమ చరిత్రను వివరిస్తూ కళా రూపాలను రూపొందించనున్నారు. ఖమ్మం జిల్లాకు సంబంధించిన కవులు, కళాకారులతో పాటు రాష్ట్ర స్థాయి కవులను ఆహ్వానించి సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా కవి సమ్మేళనాలను నిర్వహించనున్నట్లు ఇప్పటికే ఆహ్వాన సంఘం ప్రకటించింది. మొత్తంగా భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవ ముగింపు సభను ఒక చారిత్రాత్మకంగా నిర్వహించేందుకు కమ్యూనిస్టు పార్టీ అన్ని ఏర్పాట్లను చేస్తున్నది.

# నిందితులను పట్టుకోవడంలో ప్రభుత్వం విఫలం





(మొదటిపేజీ తరువాయి)

నిందితులను తేల్చడంతో పాటు వారిని అరెస్టు చేయడంలో పోలీస్ శాఖ పూర్తిగా వైఫల్యం చెందిందని ఆయన ఆరోపించారు. గత నెల 31న హత్యగావించబడిన సిపిఎం నేత సామినేని రామారావు సంస్మరణ సభ శనివారం చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో జరిగింది. సంస్మరణ సభకు ముందు పెద్ద సంఖ్యలో సిపిఎం కార్యకర్తలు గ్రామంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి సిపిఎం కార్యకర్తలు తరలి రావడంతో పాతర్లపాడు అరుణ వర్ణమైంది. సిపిఎం, సిపిఐ నాయకులు, సామినేని అభిమానులు, బంధువులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు అధ్యక్షతన జరిగిన సంస్మరణ సభలో బివి రాఘువులు మాట్లాడుతూ రామారావును రాజకీయంగా ఎదుర్కొనలేకనే హత్య చేశారని ఆయన తెలిపారు. ముగ్గురు మంత్రులున్న ఈ జిల్లాలో హత్య జరిగిన తొమ్మిది రోజులు గడిచినా నిందితులను ఎందుకు పట్టుకోలేకపోయారో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలను కాంగ్రెస్ పార్టీ దోచుకుంటుంటే కమ్యూనిస్టులు ప్రజలను కాపాడుతున్నారని ఆయన తెలిపారు. హత్యా రాజకీయాలతో కమ్యూనిస్టు పార్టీని లేకుండా చేయాలని కొంత మంది భ్రమపడుతున్నారని ఇది సాధ్యం కాదని సుదీర్ఘ కమ్యూనిస్టు ఉద్యమం తేల్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులే హత్య చేయించారని మేము ఆరోపిస్తున్నామని అది నిజం కానప్పుడు దోషులెవరో తేల్చాలని లేకపోతే తమ ఆందోళన కొనసాగిస్తామన్నారు. రామారావు ఆశయ సాధనకు పునరంకితం కావాలని బివి రాఘువులు పిలుపునిచ్చారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ కమ్యూనిస్టుల బలం ఓట్లు, సీట్లు కాదని ప్రజా ఉద్యమాలలో ఉందన్నారు. రాష్ట్రంలో కీలక నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ కాలం గడుపుతున్నారని ఆరోపించారు. కమ్యూనిస్టు పార్టీ నాయకులను హతమార్చడం కొత్త కాదని రామారావు హత్యతో సిపిఎంను బలహీనపర్చాలని ప్రయత్నించారని అది సాధ్యం కాదన్నారు. గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం విజయం సాధిస్తుందనే ఆలోచనతోనే రామారావును హత్య చేశారని తమ్మినేని తెలిపారు. దోషులను మీరు తేల్చండి లేకపోతే ప్రజలే తేలుస్తారని ఆయన స్పష్టం చేశారు. అధికారం ముఖ్యం కాదని ప్రజా సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ మాట్లాడుతూ హంతకులకు సంబంధించి ఫిర్యాదు చేసిన ఎందుకు విచారణ చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ఖమ్మం సిపి ఇది రాజకీయ హత్య కాదని అంటున్నారని ఆయనకు ఎలా తెలుసని వెస్లీ ప్రశ్నించారు. ఆయన కూడా పోలీస్ కమిషనర్ ఉద్యోగానికి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరితే మంచిదన్నారు. అధికారం ఉంది కదా అని హత్యలు చేస్తే సిపిఎం చూస్తూ సహించబోదన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హేమంతరావు మాట్లాడుతూ ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న ప్రజా నాయకుడు రామారావును హత్య చేయడం శోచనీయమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి జీవితాన్ని అంకితం చేసిన రామారావు హత్య కేసులో నిందితులను తక్షణం అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిజానిజాలు వెలికి తీయాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకరినో ఇద్దరినో హతమార్చినంత మాత్రాన కమ్యూనిస్టు ఉద్యమం ఆగదన్నారు. రైతాంగ సమస్యలపై లోతైన అవగాహన కలిగిన నాయకుడిగా రామారావు మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటన్నారు. ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఎం రాష్ట్ర నాయకులు పాలడుగు భాస్కర్, బండారు రవికుమార్, బుగ్గవీటి సరళ, మాచర్ల భారతి, కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, కనకయ్య, కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, వై విక్రం, భూక్యా వీరభద్రం, సిపిఎం జిల్లా నాయకులు కోటేశ్వరరావు, సోమయ్య, రాయల వెంకటేశ్వరరావు, రామారావు సతీమణి స్వరాజ్యం, కుమారుడు విజయ్, కుమార్తె లలిత, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం

**ప్రజాపక్షం/పినపాక:** పాత రెడ్డిపాలెం గ్రామ పంచాయితీ పరిధిలోని చింతలబయ్యారం గ్రామానికి చెందిన ముత్తేబోయిన రమణ, భర్త వెంకటేశ్వర్లు అనే మహిళలకు చేతికి గాయం కావడంతో గత కొన్ని రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న చింతబయ్యారం గ్రామ యువకులు చలించి, నిరుపేద కుటుంబానికి 25కేజీల బియ్యం, రూ 11,500 శనివారం వారి ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబానికి ఎటువంటి ఆపద వచ్చిన అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చాచు. ఈకార్యక్రమంలో పొనగంటి



కిషోర్, మునిగల సంతోష్, తోట ప్రశాంత్, జింక నాగరాజు, గుమ్మల సాయి, కొప్పుల లక్ష్మణ్, పొనగంటి సాంబశివరావు, సురేష్, విష్ణు, శరత్, తిరుపతి సాయి, కళ్యాణ్, పొనగంటి సాయి, వల్లి శివ, బంగారం, పొనగంటి పున్నారావు, తోట బాలకృష్ణ, పాల్గొన్నారు.

# 16న కొత్తగూడెంలో మెగా జాబ్‌మేళా

(మొదటిపేజీ తరువాయి)




నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. రిజిస్ట్రేన్ ప్రక్రియకు సంబందించి క్యూఆర్ స్కానర్‌ను సోషల్ మీడియా మాద్యమాలు, కరపత్రాలు, వాల్ పోస్టర్లు, స్టిక్కర్లు, హోర్డింగ్‌లు ద్వారా అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. నిరుద్యోగులు స్కానర్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని 16న జరిగే జాబ్‌మేళా ఇంటర్వ్యూలకు హాజరు కావాలని, నేరుగా కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని చెప్పారు. ఒక్కొక్క అభ్యర్థి ఐదు కంపెనీలు నిర్వహించే ఇంటర్వ్యూలలో పాల్గొనే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను ఆహ్వానించామని, జిల్లా ఉన్నతాధికారులు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటునట్లు చెప్పారు. సింగరేణి అధికారులు,వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం కల్పించాలని, పెద్ద సంఖ్యలో నిరుద్యోగులు జాబ్ మేళాలో పాల్గొనేవిధంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఎడిటోరియల్ బోర్డు సభ్యుడిగా వెంకటరమణ



**ప్రజాపక్షం/కూసుమంచి:** కూసుమంచి మండలం గురవాయిగూడెం తండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పీఆర్‌టియూ రాష్ట్ర నాయకులు గిలకత్తుల వెంకటరమణను పీఆర్‌టియూ పత్రిక ఎడిటోరియల్ బోర్డు సభ్యుడిగా ఎంపిక చేస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి భిక్షం గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా జీవీ రమణ మాట్లాడుతూ తనను వెన్ను తట్టి ప్రోత్సహించి పీఆర్‌పీఏ రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరి మధు, పీఆర్‌పీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల వెంకట్ నర్సయ్య, మాజీ అధ్యక్షులు వై వెంకటేశ్వర్లు, పీఆర్‌టియూ అధ్యక్షులు కట్టా శేఖర్‌రావు, ప్రధాన కార్యదర్శి రంగారావుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ఏజెన్సీలో రాష్ట్ర కబడ్డీ పోటీలు ఎంతో ఆనందం





(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎల్‌ఏ పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. రానున్న రోజుల్లో నేషనల్ లెవెల్ గేమ్స్ కబడ్డీ పోటీలు సైతం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడల్లో సామర్థ్యాలను మెరుగుపరుచుకుంటూ విజయ బావుటాను ఎగురవేయాలని అన్నారు. ఆరోగ్యకరమైన జీవన శైలిని నడిపించడానికి శారీరక కార్యకలాపాల్లో విస్తృతంగా పాల్గొనాలని సూచించారు. అండర్ 17 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించడంలో క్రీడా అధికారుల కృషిని ప్రశంసించారు. అథ్లెట్ల అవసరాలను ప్రాధాన్యత ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతను కొనియాడారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామం ఈ బయ్యారంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడల వేదిక కావడం గర్వంగా ఉందన్నారు. క్రీడాకారులను అభినందించారు. కంది చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కంది సుబ్బారెడ్డి మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు, వసతితో పాటు భోజన సౌకర్యం సైతం కల్పించినట్లు వివరించారు. క్రీడాకారులకు దుస్తులు సైతం అందించినట్లు తెలిపారు. విద్యాబుద్ధులతో పాటు విద్యార్థులకు క్రీడలు సైతం అవసరమని అన్నారు. ఈకార్యక్రమంలో డిఎస్పి వంగా రవీందర్‌రెడ్డి, తహసీల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీవో సంకీర్త్, సిఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ సురేష్, ఎంఇఓ నాగయ్య, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పీడీలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎక్కడా గన్నీ సంచుల కొరత లేదు



**-48 గంటల్లో గన్నీ సంచులు సరఫరా చేస్తున్నాం**
**-అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ధాన్యం కొనుగోలుకు అవసరమైన మేర గన్నీ సంచులు అందుబాటులో ఉన్నాయని, ప్రతిపాదనలు పంపిన 48 గంటల లోపు కొనుగోలు కేంద్రాలకు గన్నీ సంచులు సరఫరా చేస్తున్నామని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి శనివారం తెలిపారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025 ధాన్యం కొనుగోలుకు సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేశామని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర గన్నీ సంచులు, టార్ఫాలిన్ కవర్లు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు అవసరాలకు మాత్రమే గన్నీ సంచులు అందించడం జరుగుతుందన్నారు. రైతుల ఇంటి వద్దకు గన్నీ సంచులు ఇవ్వవద్దని స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇప్పటి వరకు 9,71,500 గన్నీ సంచులు పంపిణీ చేశామన్నారు. గన్నీ సంచుల కోసం కొనుగోలు కేంద్రాలు ఇండెంట్ పెట్టిన 48 గంటల లోగా సరఫరా చేస్తున్నామన్నారు. జిల్లాలో ఎక్కడ గన్నీ సంచుల కొరత లేదని అదనపు కలెక్టర్ తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 27.50 లక్షల విలువ గల 75 చెక్కులను శనివారం వీడియోస్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా యువ నాయకులు తుమ్మల యుగంధర్ చేతుల మీదుగా మండల, డివిజన్ పార్టీ అధ్యక్షులకు, కార్పొరేటర్లకు, నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అనారోగ్యంతో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. లబ్దిదారుల ఇంటి వద్దకే చెక్కులు పంపిణీ చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది చేకూర్చనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, కార్పొరేటర్లు రాపర్తి శరత్, నాగండ్ల దీపక్ చౌదరి, పల్లెబోయిన చంద్రం, రఘునాథపాలెం మండల కన్వీనర్ వాంకుడోత్ దీప్లా నాయక్, మహ్మద్ ఆసీఫ్, ఖాదర్ బాబా తదితరులు పాల్గొన్నారు.



# సౌత్ జోన్ క్రీడల్లో ఎస్‌విఎం విద్యార్థుల సత్తా




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం సౌత్ జోన్ క్రీడల్లో ఖమ్మం నగరం శ్రీనివాస నగర్‌లోని ఎస్‌విఎం పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. సర్దార్ పటేల్ మైదానంలో జరిగిన ఖమ్మం సౌత్ జోన్ క్రీడల్లో భాగంగా బాలికల విభాగంలో అండర్ 17 కబడ్డీ పోటీల్లో ఎస్‌విఎం పాఠశాల విద్యార్థినిలు ద్వితీయ స్థానంలో నిలిచి మెమోంటో, సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో డైరెక్టర్లు డా।। కిషోర్, కొండా శ్రీధర్‌రావు, ఉమాకిషోర్ తదితరులు పాల్గొని ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక వ్యాయామం ఉంటుందన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో విద్యార్థులు రాణించేలా శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. తమ పాఠశాలలో చదువుతో పాటు విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రసాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీల్లో సర్వజ్ఞ విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని వీడియోస్ కాలనీలో గల సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపినట్లు పాఠశాల డైరెక్టర్ ఆర్‌వి నాగేంద్ర కుమార్ తెలిపారు. రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో భాగంగా స్కిట్ విభాగంలో నాల్గవ స్థానంలో నిలిచారు. సర్వజ్ఞ విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్ అద్భుతమైన ప్రదర్శనతో అందరి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను డైరెక్టర్ ఆర్‌వి నాగేంద్రకుమార్ అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో విజయం సాధించి రాష్ట్ర స్థాయిలో జరిగిన కళా ఉత్సవ్ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ చూపి నాల్గవ స్థానం సాధించడం ఎంతో హర్షణీయమన్నారు. తమ పాఠశాలలో చదువుతో పాటు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# గురుకుల పాఠశాలలో ముగిసిన 11వ జోనల్ క్రీడలు




**ప్రజాపక్షం/వైరా:** వైరాలోని ఆసంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గత రెండు రోజులుగా జరుగుతున్న 11వ జోనల్ స్థాయి క్రీడలు శనివారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం ల్లా అడిషనల్ కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు, ఓటమిలు సహజమని, క్రీడల్లో స్నేహబంధాన్ని ధృడంగా పెంచుతాయని అన్నారు. ఓటమిలోనే గెలుపు ఉందని తెలిపారు. ప్రపంచ మహిళ క్రికెట్ టోర్నమెంట్ వరల్డ్ కప్ సాధించిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆటలో విజయం సాధించాలని తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్టీ జోనల్ ఆఫీసర్ ఎం.అలివేలు, జోనల్ ఆఫీసర్ విద్యారాణి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సమత, డిస్ట్రిక్ట్ కన్వీనర్ కె.రాజ్యలక్ష్మి , 14 కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# అమర వీరుల స్ఫూర్తితో పోరాటాలు




**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** అమర వీరుల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించాలని సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ నాయకులు తెలిపారు. శనివారం మండల పరిధిలోని వేపకుంట్ల గ్రామంలో సిపిఐ(ఎంఎల్)మాస్‌లైన్ కార్యాలయంలో అమర వీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ గ్రామశాఖ కార్యదర్శి నర్సయ్య మాట్లాడుతూ ఎందరో అమర వీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ నవంబర్ ఒకటి నుంచి తొమ్మిది వరకు అమర వీరుల వర్ధంతి సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అమర వీరుల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రామనాథం, బాబు, రాంబాబు, పిచ్చయ్య, స్టాలిన్, కళావతి, ప్రశాంత్, సునీల్, ఇజ్రాయిల్, కృష్ణ, రాయప్ప, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుండాల కృష్ణ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రముఖ విద్యావేత్త, ఎస్‌బిఐటి, ఆర్‌జెసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ జన్మదిన వేడుకలను శనివారం ఎస్‌బిఐటి కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు, అధ్యాపకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకుల సమక్షంలో గుండాల కృష్ణ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా।। జి. ధాత్రి, ప్రిన్సిపాల్ డా।। రాజ్‌కుమార్, ఖమ్మంలో విద్యా సంస్థలను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో విద్యను అందిస్తున్నారన్నారు. స్వర్ణ భారతి ఇంజనీరింగ్ కళాశాల ద్వారా ఎంతో మంది విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యను అందించి ఉన్నతంగా తీర్చిదిద్దినట్లు వారు తెలిపారు. ఎస్‌బిఐటి కళాశాలకు యుజిసి అటానమస్ హోదాతో పాటు న్యాక్ ఎప్లస్ గ్రేడ్ సాధించి జిల్లాకే తలమానికంగా తీర్చిదిద్దారన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్లు గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎవివి శివప్రసాద్, జె. రవీంద్రబాబు పాల్గొన్నారు.

# ఘనంగా సిఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ యువ నాయకులు తుమ్మల యుగంధర్ పాల్గొని జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం సత్య సాయి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, బ్రేడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు, నాగండ్ల దీపక్ చౌదరి, మిక్కిలినేని నరేంద్ర చౌదరి, నరాల నరేష్, మోహన్ నాయుడు, దీప్లానాయక్, దేవ్ సింగ్, బానాల లక్ష్మ ణ్, కార్పొరేటర్లు, పోతగాని రమణ, చంద్రిక, మంగ పాల్గొన్నారు.

# ఏఎంసి చైర్మన్ బోళ్ల గంగారావుకు సన్మానం



**ప్రజాపక్షం/వైరా:** వైరా వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా ఎన్నికైన బోళ్ల గంగారావును శనివారం వైరా మున్సిపాలిటీలో పనిచేస్తున్న పలువురు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంబడిపూడి శ్రీకాంత్, మేకల కిషోర్, గూడా జాన్, మెరుగు నాగరాజు, చర్లపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రేవంత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం జింకల గూడెం గ్రామంలో శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ పుట్టినరోజు వేడకల్లో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ యువ నాయకుడు జవ్వాజి నాగరాజు పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులతో కలిసి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి కృష్ణయ్య, దుగ్గిరాల శ్రీనివాసరావు, జవ్వాజి వెంకటేశ్వరరావు, షేక్ ఇస్మాయిల్ మహ్మద్‌మీరా, షేక్ సమూల్లా, షేక్ నాగుల్‌మీరా, షేక్ యాకోవలి, షేక్ రఫి, షేక్ మహబూబ్ అలి, షేక్ ఇమామ్ సాహెబ్, కరీం, షేక్ హుస్సేన్, ఎస్‌డి.కరీం, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా రేవంత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన శనివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు, పిసిసి సభ్యులు శీలం ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఆత్మ కమిటీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల కేంద్రం ఎర్రుపాలెం మినీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు డిసిఎంఎస్ ఆధ్వ ర్యంలో శనివారం ఏర్పాటు చేసిన మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సిం హారావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, నేరుగా తమ పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని తెలి పారు. పరిసర ప్రాంత రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ముల్పూరి శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ అధ్య క్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, పిసిసి సభ్యులు శీలం ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వేమిరెడ్డి అనురాధ, యన్నం పిచ్చిరెడ్డి, గుడేటి బాబురావు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు షేక్.ఇస్మా యిల్, కంచర్ల వెంకటనరసయ్య, కోటపాటి పాండురంగారావు, సొసైటీ ఉపాధ్యక్షులు కడియం శ్రీనివాసరావు, కిసాన్ సెల్ అధ్యక్షులు తల్లపురెడ్డి నాగిరెడ్డి, సీనియర్ నాయకులు అనుమోలు వెంకటకృష్ణారావు, పంబి సాంబశివరావు, వ్యవసాయశాఖ అధికారులు తదిత రులు పాల్గొన్నారు.

## రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

**ప్రజాపక్షం/భద్రాచలం :** ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కార్యాలయం పాతఎల్ఐసి ఆఫీస్ రోడ్‌లో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు అసిసోయేషన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/భద్రాచలం :** స్థానిక ఎంఎ ల్‌ఏ క్యాంపు కార్యాలయంలో సోమ వారం సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎ ల్‌ఏ మాట్లాడుతూ ఆరోగ్యాలు క్షీణించి వైద్య సేవలు చేయించుకున్న వారికి ప్రభుత్వం తరుపున సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యమంత్రి ఇంటి పెద్దగా రాష్ట్రంలోని పేద కుటుంబాల వారిని ఆదుకునేందుకు ముందుకు వస్తున్నారని, ఇందులో భాగంగానే చెక్కులు అందిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజాప్రతిని ధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మధిర ఆర్యవైశ్య విలేకరులకు ఘన సన్మానం





**ప్రజాపక్షం/ మధిర :** సికింద్రాబాద్ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వ ర్యంలో శనివారం కాకగూడ సికింద్రా బాద్ నందు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య విలేకరుల సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పత్రికల్లో, యూట్యూబ్ యాప్ ఆధారిత న్యూస్ డైలీల్లో పాత్రికేయులుగా పనిచేస్తున్న జర్న లిస్టులను వీడియో షూట్ వీడియో ఎడి టింగ్ చేసే ఫొటో గ్రాఫర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య జర్నలిస్టులు మధిర ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు నాళ్ల శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి చారుగుండ్ల నర్సింహామూర్తిని ఘనంగా సన్మానిం చారు. హైద్రాబాద్‌లో ఆరువైశ్యుల సంఘం ఆధ్వర్యంలో సన్మానం పొందిన వీరిని మధిర ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జివి, అరుణ్, కోశాధికారి కాకరపర్తి శ్రీనివాసరావు, క్లబ్ కమిటీ సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఘనంగా రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** మండల కేంద్రంలో మండల అధ్య క్షులు వనమా గాంధీ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ ఆధ్వ ర్యంలో వనమా గాంధీ కాంప్లెక్స్ నందు సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్భంగా మండల నాయకులు బానోత్ భీముడు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన దిశగా బడుగు బల హీన వర్గాల అభివృద్ధికై పాటుపడుతూ నిత్యం రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న సీఎం రేవం త్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ తరపున హృదయపూర్వక శుభాకాం క్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు యాదాల వెంకటే శ్వర్లు, సోషల్ మీడియా ముఖ్యనాయకులు చెన్నారావు, మండల నాయకులు చల్ల పుల్లయ్య, వనమా శ్రీను, కొత్తగాండ్ల భాస్కరరావు, కంచర్ల రాఘవ, సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి టివివిపి ఆస్పత్రులు భేష్

**- ఏజెన్సీ ప్రాంతమైనా సేవలు అద్భుతం**
**- సిఆర్ఎం జాతీయ బృందం కితాబు**



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లాలో తెలంగాణ వైద్యవిధాన పరిషత్ సేవలు భేషుగ్గా ఉన్నాయని, సిఆర్ఎం జాతీయ బృందం కితాబు ఇచ్చింది. జిల్లాలోని వైద్య సేవలు, ప్రమాణాలు పరిశీలించేం దుకు వచ్చిన కామన్ రివ్యూ మిషన్ బృందం సభ్యుడు బిజి సింగ్ ప్రభు త్వానికి నివేదిక ఇచ్చారు. భద్రాచలం, ఇల్లెందు చాలా బాగున్నాయని ప్రభుత్వానికి అందించిన నివేదకలో పేర్కొన్నారు. ఆ నివేదిక ప్రకారం మారుమూల ప్రాంతాల్లో సైతం స్పెషలిస్టు వైద్యసేవలు చక్కగా అందు తున్నాయని కొనియాడారు. అన్ని స్థాయిల్లో సిబ్బంది కూడా అంకిత భావంతో సేవలు అందిస్తున్నారని, ఆస్పత్రుల్లోని అన్ని వార్డులు క్షుణ్ణంగా పరిశీలించినప్పుడు చాలా మంది రోగులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నామని, వైద్య సేవలపై చాలా సంతృప్తిగా ఉన్నారని అన్నారు. ఆస్పత్రుల్లో వార్డులు, ఆపరేషన్ థియోటర్లు, లేబర్ రూమ్‌లు చాలా బాగా నిర్వహిస్తున్నారని, సానిటేషన్ కాదూ బాగుం దని కితాబిచ్చారు. జిల్లాలోని డయాల్సిస్ సేవలు కాడా బాగున్నాయని, అన్ని ఆస్పత్రుల్లో బెడ్లు అన్ని నిండుకుని ఉన్నాయనే సంగతి తాము గమనించినట్లు చెప్పారు. ఇల్లెందు ఆస్పత్రి భవన స్థలం తక్కువగా ఉన్న ప్పటికీ సేవలు ఎక్కువగానే చేస్తున్నారని, మారుమూల ప్రాంతాల్లో సైతం రేడియాలజిస్టులు,మత్తు డాక్టర్లు, ఇతర ప్రత్యేక వైద్య నిపుణులు కూడా సరిపడా ఉండటం విశేషం అని తెలిపారు. టిఫా స్కాన్ సేవలు కూడా ఉండటం విశేషం అన్నారు. భద్రాచలం ఆస్పత్రి జిల్లాకే గర్వకా రణం అని, 200 పడకలతో ఐసియు, ఎస్ఎన్‌సియు, ఎన్ఆర్‌సి, ఆపరే షన్ థియేటర్ సేవలు ఉద్భుతంగా, ఆదర్శంగా ఉన్నాయని పేర్కొ న్నారు. సిబ్బంది కొరత తీవ్రస్థాయిలో ఉన్న వాటిని అదిగమించి ఉన్న సిబ్బంది ఎంతో కష్టపడిపనిచేస్తున్నారని చెప్పారు. సిబ్బంది కొరత తీరితే మరిన్ని మంచి సేవలు అందే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. అన్ని స్థాయి ఆస్పత్రుల్లో నిరంతరం స్బిబందికి శిక్షణ ఇవ్వాలని ప్రభు త్వానికి సూచించారు. ఆస్పత్రుల్లో మౌళిక వసతులు, సిఎస్ఆర్ నిధులు వినియోగం, ఇతర విషయాల్లో జిల్లా కలెక్టర్ మద్దతు,ప్రోత్సాహం బాగుందని వారు తెలిపారు.

# రాజమండ్రి శిక్షణకు 11 మంది ఎంపిక



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** రెషిడెన్షియల్ మల్టీ పర్పస్ అసిస్టెం ట్‌ఫర్నీచర్ ప్రొడక్షన్ అండ్ ఇన్‌స్టాలేషన్ కోర్సుపై రాజమండ్రిలో నిర్వ హించే శిక్షణకు 11 మందిని ఎంపిక చేశారు. 3 నెలల శిక్షణలో భాగంగా ఈ మేరకు శనివారం ఐడిఓసిలో ఓరియంటేషన్, ఎంపిక పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లా డుతూ యువత శిక్షణా అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నైపు ణ్యంతో ముందుకు సాగాలని సూచించారు. రాజమండ్రిలో సోమ వారం ప్రారంభమయ్యే ఈ శిక్షణ కోసం మొత్తం 11 మంది అభ్యర్థులు ఎంపికయ్యారని, శిక్షణ పొందుతున్న వారి రిజిస్ట్రేషన్ ఫీజును ప్రభుత్వం భరిస్తుందని, వసతి, భోజన సదుపాయాలు పూర్తి ఉచితంగా కల్పిస్తారని చెప్పారు. శిక్షణ అనంతరం రూ.15 వేల వేతనంతో ఆరు నెలల అప్రెంటిస్‌షిప్ అవకాశం ఉంటుందని, అనంతరం 100 శాతం ప్లేస్‌మెంట్ అవకాశాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ఎన్ఎస్‌టిఐ, ఎఫ్ఎఫ్ఎస్‌సి ఆధ్వర్యంలో జరిగిన మొదటి విడతలో 8 మంది శిక్షణ పూర్తి చేసి ప్రస్తుతం అప్రెంటిస్‌షిప్‌లో ఉన్నారని, రెండవవిడతలో 19 మంది అభ్యర్థులు ఎంపికయ్యారని తెలిపారు. జిల్లా యువత ఈ శిక్ష ణను ఉత్సాహంగా వినియోగించుకుంటున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకయ్య, ఏపిఎం సైదేష్, ఈడిఎం దిలీప్, నందు, ర్యాంపు కో ఆర్డినేటర్స్, జేఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ కక్షతో హత్యలు చేసే విష సంస్కృతిని ఖండించాలి



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** రాజకీయ కక్షతో హత్యలు చేసే విష సంస్కృతిని ప్రతిఒక్కరూ ఖండించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్‌రావు అన్నారు. శనివారం మండల పరిధిలోని మీనవోలు గ్రామంలో రామిశెట్టి పుల్లయ్య 11వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమర జీవి రామిశెట్టి పుల్లయ్య ఆశయ సాధన కోసం ప్రశ్నించే తత్వాన్ని మానుకో రాదని, అవినీతి అక్రమాలను అడ్డుకోవాలని, మండలంలో అవినీతి పెద్ద ఎత్తున జరుగుతుందని అన్నారు. దీనికి ఉదాహరణ అక్రమ మట్టి మైనింగ్ మీనవోలు గ్రామంలో పేదల పేరు చెప్పి అక్రమ ఇసుక తరలింపు జరుగుతున్నా ప్రభుత్వం, అధికారులు చూసి చూడన ట్లుగా వ్యవహరిస్తూ అక్రమాలను ప్రోత్సహిస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజాపాలన చేస్తామని హామీ ఇచ్చిన సంక్షేమ పథకాలను నిజమైన లబ్ధిదారులకు ఇవ్వటం లేద న్నారు. ప్రకృతి వైపరీత్యాలు వస్తే రైతులు ఆదుకోవటం లేదని, సిసిఐ పత్తి కొనుగోలులో అనేక కొర్రీలను పెట్టి రైతులను దండగ పాటు చేస్తు న్నారని విమర్శించారు. పాతర్లపాడు సామినేని రామారావును రాజ కీయ కక్ష్యతోనే హత్య చేశారని, ఇలాంటి విష సంస్కృతిని కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహించరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు షేక్. నాగుల్‌మీరా, దుదిగం బసవయ్య, నాగులవంచ వెంకటరామయ్య, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు దివ్వెల వీరాంజనే యులు, రామిశెట్టి రామకృష్ణ, స్టాలిన్, తోట శ్రీను, నాయకులు షేక్.మోహుద్దీన్, మేకల పుల్లయ్య, వెంకటరామయ్య పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** ఆళ్లపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షులు పాయం రామ నర్సయ్య, కో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్ ఆధ్వ ర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎను ముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు అభిమానులతో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకుని, బాణసంచా కాల్చి ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి పరిపాలనలో తెలంగాణ రాష్ట్ర మరింత అభివృద్ధి చెందుతుందని ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందుతాయని ఆనందం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య, సీనియర్ నాయ కులు ఎండి అతహర్, యూత్ అధ్యక్షులు వాసం శ్రీనాథ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు నుల కతాటి శ్రీను, తాళ్లపల్లి వెంకన్న, బుర్ర వెంకన్న, పాయం సూరయ్య, గొగ్గేల వసం తరావు, గొగ్గేల కాంతు, గొగ్గేల భాస్కర్, సుతారి కృష్ణ, పెనక హుస్సేన్, చందా రాంబాబు, తులం శ్రీను, పూనెం నాగేష్, యువజనా నాయకులు ఊళ్ళోజు భరత్, మండల్లోజు ప్రశాంత్, వనపర్తి నాని, మంద సాయి, రెడ్డిమల్ల రాజు, సెల్ సాయి ముప్పారపు రాము, బూరుగడ్డ నవీన్, బొబ్బిలి రామన ర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బరితెగించిన మట్టి మాఫియా..!

**-అక్రమ సంపాదనే ధ్యేయంగా**
**అనుమతులకు తిలోదకాలు**
**-రిజిస్ట్రేషన్ లేకుండానే రోడ్లపై తిరుగుతున్న టిప్పర్లు**
**-అధికారులు చర్యలు తీసుకోవాలని**
**కోరుతున్న ప్రజలు, పర్యావరణ ప్రేమికులు**





**ప్రజాపక్షం/సత్తుపల్లి:** యథేచ్ఛగా మట్టి అక్రమ తవ్వకాలు చేపడుతూ మట్టి మాఫియా బరి తెగిస్తుందని ప్రజలు, పర్యావరణ ప్రేమికులు వాపోతున్నారు. అడ్డూ అదుపు లేకుండా అక్రమ మట్టి తవ్వకాలు సాగిస్తూ మాఫియా లక్షలలో దండుకుంటుందని ప్రజాసంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్లితే సత్తుపల్లి మండలం పాత కొమ్మెపల్లి నుండి చౌడవరం వెళ్లే దారిలో గల ఓ రైతు పొలం నుండి అధికారుల అనుమతులు లేకుండా ప్రతి రోజు లక్షల రూపాయల విలువైన మట్టిని రవాణా చేస్తుంది. ఈ మాఫియా ధనార్జనే ధ్యేయంగా సామాన్యుల నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ సామాన్యులను దోపిడీ చేస్తున్నారు. ప్రజల అవసరాల మేరకు వారి అవసరాలను ఆసరాగా చేసుకుని వారి దగ్గర డబ్బులు దండుకుం టున్నారు. రైతులకు ఒక్కో ట్రిప్పుకు రూ 200 నుండి రూ 400 వరకు చెల్లించి, సామాన్యుల నుండి రూ 3వేల నుండి, 5వేల వరకు వారి డిమాండ్‌ను బట్టి వసూలు చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికా రులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంతో మాఫియా ఆగడాలకు అంతులేకుండా పోతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొద్ది నెల లుగా మట్టి అక్రమ తవ్వకాలు సత్తుపల్లి మండలంలో జోరుగా జరుగు తున్నా అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరు మట్టి వ్యాపా రులు అధికారులను, రాజకీయ నాయకులను ప్రసన్నం చేసుకుని తమకు ఎదురే లేదన్న ధోరణిలో తమ అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తు న్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. మట్టి అక్రమ తవ్వకాలపై ప్రతికల్లో కథనాలు వెలువడుతున్నా ఏ స్థాయిలోనూ పట్టించుకునే వారు కరు వయ్యారని, దీంతో ఈ మాఫియా మమల్నెవడూ ఆపేది అంటూ కాలరెగరేస్తున్నట్లు తెలుస్తుంది.

**నియంత్రణ లేని వాహనాల వేగం...**
**ప్రజలు ప్రాణాలకు సంకటం...**

మట్టి అక్రమ రవాణా చేసే కొన్ని టిప్పర్లకు సరైన వాహనాల పత్రాలు లేకుండా రోడ్లపై రయ్ రయ్ మంటూ దేసుకుపోతుండడంతో పాదాచా రులు వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. ఎక్కువ ట్రిప్పులు వేయాలనే అత్యుత్సాహంతో అనుభవం లేని డ్రైవర్లు అత్యంత వేగంగా టిప్పర్లను నడుపుతుండటంతో ఎక్కడ ఏ ప్రమాదం జరుగుతుం దోనని ఆందోళన వ్యక్తమవుతుంది. మట్టి రవాణా చేసే టిప్పర్లకు సరైన పత్రాలు కూడా లేవనే ఆరోపణలు ఉన్నాయి. ప్రధానంగా వాహనాలకు సంబంధించిన ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ నంబర్, వాహనం నడిపే డ్రైవ ర్‌కి లైసెన్స్ వంటి పత్రాలు కూడా లేకపోవడంతో ప్రమాద సమయంలో భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉంది. పట్టణంలోని పోలీస్ స్టేషన్, తహ సీల్దార్ కార్యాలయం, రవాణా కార్యాలయం మీదుగా టిప్పర్లు దర్జాగా తిరుగుతున్నా పట్టించుకునే వారు లేరు. రవాణాశాఖాధికారి సరైన పత్రాలు లేకుండా తిరుగుతున్న టిప్పర్లు, యజమానులపై కేసులు నమోదు చేయకపోవడంపై అనుమానంగా ఉందని స్థానికులు ఆరోపి స్తున్నారు. మొత్తంగా ఇటు అధికారులు, అటు రాజకీయ నాయకులు అండదండల నేపథ్యంలో అక్రమ మట్టి వ్యాపారం భారీ స్థాయిలో కొన సాగుతోందని ఆరోపణలు లేకపోలేదు.

**తహసీల్దార్ వివరణ..**

తహసీల్దార్‌ను అక్రమ మట్టి రవాణాపై ప్రజాపక్షం విలేకరి వివరణ కోరగా మట్టి రవాణాకు మేం ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని, సొంత భూమిలో నుండి మట్టిని తీయడానికి కూడా పర్మిషన్ తీసుకో వాల్సి ఉంటుందని, అనుమతులు లేకుండా అక్రమ వ్యాపారం చేస్తున్న వారిపైన శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని, విషయాన్ని మైనింగ్, పోలీస్, రవాణా శాఖాధికారులకు తెలుపుతామన్నారు.

# అమ్మ పుట్టిన తేదీ.. రూ 240 కోట్ల లాటరీ..!



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సామాన్య కుటుంబంలో పుట్టిన యువకుడికి ఒక్క లాటరీ టికెట్ జీవితాన్ని మార్చేసింది. అమ్మ పుట్టిన తేదీ సంఖ్యతో కొనుగోలు చేసిన ఆ టికెట్ అతనికి రూ 240 కోట్ల అదృష్టాన్ని తెచ్చి పెట్టింది. ప్రస్తుతం గొల్ల అనిల్‌కుమార్ అనే పేరు తెలుగు రాష్ట్రాలలో మారుమోగుతోంది. సత్తుపల్లి నియోజకవర్గం, వేంసూరు మండలం భీమవరం గ్రామంలోని ఒక సామాన్య కుటుంబంలో పుట్టిన యువ కుడు రాత్రికి రాత్రే సెలబ్రిటీ అయిపోయాడు. చిన్నపాటి నుండి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని, ఉన్నత చదువుల పూర్తి చేసి, ఉపాధి నిమిత్తం అబుదాబి దేశంలో ఏడాదిన్నరగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తు న్నాడు, అక్కడ తన స్నేహితుల సూచన మేరకు లాటరీ టికెట్ కొను గోలు చేశాడు. అమ్మ భూలక్ష్మీ పుట్టిన తేదీ 11వ తేదీ కావడంతో దాన్నే లక్కీ నంబర్‌గా భావించి లాటరీ టికెట్ కొనుగోలు చేయడం, ఆ నంబ ర్‌కి ఏకంగా రూ 240 కోట్లు తగలటంతో ఒక్క రాత్రిలోనే స్టార్ అయ్యాడు. తమ ఊరి వాడికి అబుదాబిలో రూ 240 కోట్లు లాటరీ తగి లిందంటే, మామూలు అదృష్టం కాదని, తమకు గర్వంగా ఉందని భీమ వరం గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తన కుమారుడికి లాటరీ టికెట్ ద్వారా కోట్ల రూపాయలు వచ్చాయంటే తల్లిదండ్రులు నమ్మలేకపోతున్నారు. ఆ దేవుడే తమకు ఈ మేలు చేశాడని ఆనందపడు తున్నారు.

# పామాయిల్ చెట్లను నరికిన విద్యుత్ సిబ్బంది



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** రైతుకు ఎటువంటి సమాచారం తెలప కుండా కరెంటు తీగలకు పామాయిల్ చెట్లు కొమ్మలు తగులుతున్నా యని సాగు తోటలోని 13 చెట్లను విద్యుత్ సిబ్బంది నరికి పడేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని తిప్పనపల్లి గ్రామానికి చెందిన అంచ సత్యనారాయణ పామాయిల్ తోటలో గల విద్యుత్ తీగ లకు చెట్ల కొమ్మలు తగులుతున్నాయనే సాకుతో కనీసం రైతుకు సమా చారం ఇవ్వకుండా శుక్రవారం 13 చెట్లను చుంచుపల్లి మండలం పెన కగడపకు చెందిన విద్యుత్ సిబ్బంది నరికివేశారు. చంద్రుగొండ మండలం పక్కనే చుంచుపల్లి మండలంలోని పెనగడప గ్రామానికి పామాయిల్ తోటలో నుండి విద్యుత్ లైను ఉంది దీని ద్వారానే విద్యుత్ సరఫరా జరుగుతుంది. విద్యుత్ సరఫరాకు ఇబ్బందులు వస్తున్నాయని నెపంతో రైతుకు చెప్పకుండా గెలలుగాసే సమయంలో చెట్లను నరికా రని రైతు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని, తగు న్యాయం చేయాలని రైతు కోరారు. దీనిపై ఉన్న తాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**ప్రజాపక్షం/బూర్గంపాడు :** ఆంధ్ర ప్రాంతం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కుక్కునూరు ఎస్ఐ రాజారెడ్డి హెచ్చరించారు. అక్రమంగా ఇసు కను తరలిస్తున్న ట్రాక్టర్‌ను శుక్రవారం రాత్రి ఎస్ఐ రాజారెడ్డి పట్టుకున్నారు. ఈసందర్భం గా ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నా యి. ఆంధ్ర ప్రాంతం కుక్కునూరు మండలం సీతా రామనగర్ గ్రామ పరిధిలోని కిన్నెరసాని వాగు నుండి బూర్గంపాడుకు చెందిన ట్రాక్టర్ టీఎస్ 28టీఏ7940నెంబర్ గల ట్రాక్టర్‌ను శుక్రవారం రాత్రి 11గంటల సమయంలో ఇసు కను తరలిస్తున్న క్రమంలో నమ్మదగిన సమాచారం మేరకు పట్టుకొని, కుక్కునూరు పోలీస్ స్టేషన్‌కు తరలించి, సీజ్ చేయడం జరిగిందన్నారు. అక్రమంగా ఆంధ్ర ప్రాంతంలోని ఇసు కను తరలిస్తే ఉపేక్షించేది లేదని, అక్రమార్కులు ఎంతటి వారైనా కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.

## ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి వేడుకలు



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం సమూలమా ర్పులకు శ్రీకారం చుట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ నందు మండల సీనియర్ నాయకులు, అనుబంధ విభాగ నాయకుల సమన్వయంతో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుతూ సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రానికి అందిస్తున్న అభివృద్ధి ఫలాలు సంక్షేమ కార్యక్రమాలను కొనియాడారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్య క్షులు మందా నాగరాజు, టిఎన్‌టియూసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మారం వెంకటేశ్వరరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, బి బ్లాక్ నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు బర్ల నాగమణి, మండల నాయకులు భజన ప్రసాద్ కుమార్, కైపు శ్రీనివాస్ రెడ్డి, గుండె వెంకన్న, దుద్దుకూరి రమేష్, ముదిగొండ సునీల్, చిప్పా రాజు, దాసరి సాంబ, నందిపాటి రాములు, కేసుపాక రాజు, కేసుపాక సీతారామ్, రవి వర్మ, యువజన నాయ కులు రహీమ్ ఖాన్, హరీష్ యాదవ్, దుగ్గెంపూడి సుశాంత్‌రెడ్డి, కన్నెపల్లి శివ, చిర్రా నాని యాదవ్, ముదిగొండ సునీల్, బొల్లు రాజు, భద్రా, సాధనాల నాగేశ్వరరావు, గొల్లపూడి సత్యనారాయణ, అనుబంధ సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తది తరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్లాసికల్ డాన్స్ పోటీలు

**ప్రజాపక్షం/పాల్వంచ :** నేడు పాల్వంచ కేటిపిఎస్ ఏ కాలనీలో గల సీతారామ కళ్యాణ మండపంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల స్థాయి క్లాసికల్ డ్యాన్ పోటీలు నిర్వహిస్తున్నామని నిర్వాహకురాలు రమాదేవి రామ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశ గొప్పవార సత్వం, శాస్త్రీయ నృత్యసంప్రదాయాలను ప్రోత్సహించడమే లక్ష్యంగా పోటీలను నిర్వహిస్తు న్నామన్నారు. తెలుగు రాష్ట్రాల నుండి పాల్గొనేవారు భరతనాట్యం, కూచిపూడి, జానప దాలు, వివిధ శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఇస్తారని పేర్కొన్నారు.ఈ పోటీలు యువ కళాకా రులు భారతీయ సంస్కృతి పట్ల తమ భక్తిని వ్యక్తపరచడానికి ఒక వేదికగా నిలుస్తుంద న్నారు. విజేతలకు ట్రోఫీలు, ప్రత్యేక బహుమతులు, సర్టిఫికెట్‌లు అందజేస్తామన్నారు. కావునా కళాకారులు, కళాభిమానులు పోటీలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## రేపుఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ

**ప్రజాపక్షం/పాల్వంచ :** ఉపాధిహామీ పనులు 2024, 2025 సంవత్సరానికి సంభంధిం చిన 17వ, సామాజిక తనిఖీ ఈ నెల 10వ, తేదీన మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేశామని ఎంపిడిఓ కుదుముల విజయ భాస్కర్‌రెడ్డి శనివారం ఒకప్రకటనలో తెలి పారు. మండల పరి 36 గ్రామ పంచాయితీలలో 01.04.2024 నుండి 31.03.2025 వరకు నిర్వహించిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా జరిగిన పనులపై పనులకు సంభంధించిన సామాజిక తనిఖీ గ్రామ స్థాయిలో 23.10.2025 నుండి 07.10.2025 వరకు నిర్వహించబడుతున్నదన్నారు. అన్ని పంచాయితీల పరిధిలో జరిగిన పనులపై సమస్యలను చర్చించేందుకు ప్రజావేదిక ఏర్పాటు చేశామన్నారు. కావునా పంచా యితీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది, సంబంధిత శాఖ అధికారులు, గ్రామ సంఘాల సబ్యులు సకాలంలో హాజరుకావాలని సూచించారు.

## ఘనంగా సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/భద్రాచలం :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినవేడుకలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎంఎల్‌ఏ క్యాంపు కార్యాలయంలో ఎంఎల్‌ఏ డా.తెల్లం వెంకట్రావు కేక్ కట్‌చేసి సంబు రాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు అభిమానించే నాయకుడు, దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో సన్న బియ్యం ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి అని చెప్పారు. అనం తరం బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సీనియర్ నాయ కులు కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల నగదు చెల్లింపులో ప్రభుత్వ అలసత్వం సరికాదు



**- టెట్ మినహాయింపుకై విద్యాహక్కు చట్టం నిబంధన 23ని సవరించాలి**
**- టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వెంకట్**

**ప్రజాపక్షం/మధిర :** ఎంతో ఒత్తిడిని జయించి ఉద్యోగులుగా, ఉపాధ్యాయులుగా నియామకమై దశాబ్ధాల కాలం పాటు సేవలందించి రిటైర్డ్ అవుతున్న వారు దాచుకున్న నగదు చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వం ఆలసత్వం సరికాదని, తక్షణమే ఉద్యోగ, ఉపాధ్యాయుల బకాయిలను చెల్లించాలని టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం టివిఎం ఉన్నత పాఠశాలలో మధిర కేంద్రంగా సంఘ మండల అధ్యక్షులు బండారు నాగరాజు అధ్యక్షతన జరిగిన మండల మహాసభలో ఆయనతో పాటు జిల్లా అధ్యక్షులు షేక్.రంజాన్ ముఖ్యఅతిధులుగా హాజరై మాట్లాడారు. కేంద్రం రెండేళ్ల పాటు ఆలస్యంగా ఏర్పాటు చేసిన 8వ వేతన సంఘం నియామకంలోని నిబంధనలు, పిఆర్సి, డిఎ పెంపుదల వర్తించకపోవడం ఫెన్షనర్ల పాలిట శాపంగా మారాయని అన్నారు. ఐటి స్లాబులు సవరించాలని, టెట్ సమస్య పరిష్కారానికి విద్యకు చట్టంలోని సెక్షన్ 23ని సవరణ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ఉన్నతాధికారులు అసంబద్ధమైన రేషనలైజేషన్ వర్క్ ఎడ్జస్ట్మెంట్ జీవోలు, రివ్యూ మీటింగ్‌లతో తరచుగా ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేయటం జరుగుతుందని అన్నారు. విద్యా రంగా అభివృద్ధి, పాఠశాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ఉపాధ్యాయుల పాలిట ఈ రకమైన వైఖరి సరికాదన్నారు. అనంతరం టిఎస్‌యుటిఎఫ్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా బండారు నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా ఇర్రి వీరయ్య, ఉపాధ్యక్షులుగా షేక్.ఇబ్రహీం, కాజా సునీత, కోశాధికారిగా బైర్ల చెన్నయ్య, కార్యదర్శులుగా జివిఎంఎస్ రాణి, షేక్.లాల్‌అహ్మద్, ఊట్ల కొండలరావు, మల్లా రాజు, పఠాన్ భాజీఖాన్, లంక నాగేశ్వరరావు, రమేష్‌బాబు, దొరెడ్ల కవిత, నిమ్మగడ్డ గోపిచంద్, గడ్డం విజయలక్ష్మీలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శులు షేక్.నాగూర్‌వలీ, అనుమోలు కోటేశ్వరరావు, ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఎ.వినోద్‌రావు, పూర్వ జిల్లా కార్యదర్శి ఆర్ లక్ష్మణరావు, టాప్రా నాయకులు మిరాఖాన్, మండల కమిటీ సభ్యులు, మధిర మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం జమలాపురం గ్రామానికి చెందిన తుళ్లూరి సీతారామయ్య, పద్మావతి దంపతుల కుమారులు కోడళ్లు మనవళ్ల వితరణతో ఆలయానికి వచ్చిన భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తుల వితరణతో ప్రతిరోజు ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సేవా సమితి కార్యదర్శి లక్కిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. దాతలు ముందుకు వచ్చి సహకరిస్తే ప్రతిరోజు వారి పేరు మీద భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిర్వహిస్తామని సేవా సమితి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థల దాత గౌరవాధ్యక్షురాలు కొడాలి విజయలక్ష్మి దేవి, అధ్యక్షులు బొబ్బా కృష్ణప్రసాద్, ఉపాధ్యక్షురాలు గిరిజా లక్ష్మి, ఉపాధ్యక్షులు యిమ్మిడి ఈశ్వర్‌చంద్ర, విద్యాసాగర్,, సహాయ కార్యదర్శి చింతా కిషోర్, కోశాధికారి వీరమాచినేని వెంకటకృష్ణ, కాకుమాను లీలాకృష్ణ, ఆలయ మాజీ ఈఓ విష్ణుమూర్తి, శ్రీ వెంకటేశ్వర సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# వ్యక్తి ఆత్మహత్య



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** అనారోగ్య సమస్యలతో ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల పరిధిలోని వి. వెంకటాయపాలెం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. సిఐ ఉస్మాన్ షరీఫ్ తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన తగరం నాగరాజు (36) మిషన్ భగీరథ పథకంలో కొణిజర్ల మండలం తుమ్మలపల్లిలో అవుట్‌సోర్సింగ్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. గత కొంత కాలంగా నాగరాజు కడుపునొప్పితో బాధపడుతున్నాడు. మనస్తాపం చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య వెంకటలక్ష్మి, కుమార్తె, కుమారుడు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు సిఐ తెలిపారు. భార్య వెంకటలక్ష్మి కలెక్టరేట్‌లో క్యాంటీన్‌లో పని చేస్తుంది. నాగరాజు నేత్రాలను నేత్రనిధికి కుటుంబ సభ్యులు దానం చేశారు.

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం సత్తుపల్లి ఎంఎల్‌ఏ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు అభిమానుల మధ్య కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా మిఠాయిలు పంచిపెట్టి బాణాసంచా కాల్చారు. సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ వేణు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వాగ్దానాలు మేరకు అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు, ఉచితంగా సన్న బియ్యం, రెండు వందల యూనిట్ వరకు విద్యుత్ ఉచితంగా, మహిళలకు ఆర్టీసీ బస్సు ప్రయాణం ఉచితంగా పేద ప్రజలకు వివిధ రకాల పెన్షన్లు ప్రతి నెల అందిస్తున్నారని, ఇలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని కొనియాడారు. సత్తుపల్లి ఎంఎల్‌ఏ డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో వారి ఆదేశాలతో సీఎం జన్మదిన వేడుకలను ఘనంగా జరిపామన్నారు. ఈకార్యక్రమంలో వినుకొండ విష్ణు, మనోజ్ రామారావు, జానీ, ఖమ్మంపాటి కాంతారావు, రవి , అనిల్, గఫార్, అప్పారావు, నాగుల్ మీర ఇతరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి

## -నివాళులర్పించిన వివిధ పార్టీల నేతలు



**ప్రజాపక్షం/కారేపల్లి:** కారేపల్లి మాజీ సర్పంచ్ బోడ మోహన్ కృష్ణ అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న వివిధ పార్టీల నేతలు శనివారం మోహన్ కృష్ణ నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వైరా మాజీ ఆత్మ కమిటీ ఛైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావులు మాట్లాడుతూ మోహన్ కృష్ణ సేవలు మరువలేవని కొనియాడారు. ప్రతి ఒక్కరిని కలుపుకుని పోయే మోహన్ లేకపోవడం చాలా బాధాకరమని తెలిపారు. సుమారు ఎన్నో ఏళ్లపాటు ప్రజాప్రతినిధిగా కొనసాగిన వ్యక్తి అని గుర్తు చేసుకున్నారు. నివాళులర్పించిన వారిలో వివిధ పార్టీల నాయకులు అజ్మీర వీరన్న, బోళ్ళ రామస్వామి, హనుమకొండ రమేష్, గంగరబోయిన సత్యం, రాధా గోవిందు, తురక మల్లేష్, గంగరబోయిన మురళి, తదితరులు ఉన్నారు.

# జమలాపురం వెంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి శనివారం ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో సర్వాంగ అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారు అమ్మవార్లు ముత్యాల కవచ అలంకార రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారికి అమ్మవార్లకు నిత్య కళ్యాణాన్ని అర్చకులు శ్రీనివాస్‌శర్మ అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు స్వామి వారి అమ్మవారి ఆలయాలతో పాటుగా వినాయకుని, ఆంజనేయస్వామి, శివాలయం, అయ్యప్పస్వామి ఆలయాలను దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఇఓ కొత్తూరు జగన్మోహన్‌రావు, సీనియర్ అసిస్టెంట్ సోమయ్య, జూనియర్ అసిస్టెంట్ కృష్ణప్రసాద్, వేద పండితులు విజయకృష్ణ, ప్రసాద్, వేద పండితులు విజయకృష్ణ, సాయి అభిలాష్‌శర్మ, ముఖ్య అర్చకులు ఎం.వెంకటరమణ, రఘురామకృష్ణశాస్త్రి, మురళీమోహన్‌శర్మ, రాజీవ్‌శర్మశాస్త్రి, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన అయ్యప్ప స్వాములు



**ప్రజాపక్షం/కారేపల్లి:** మండల పరిధిలోని పోలంపల్లి గ్రామానికి చెందిన జర్పుల వినోద్ సోనియాగాంధీ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను శనివారం పోలంపల్లి గ్రామానికి చెందిన గురు స్వాములు మంగీలాల్, రవీందర్, సర్వన్, కిషన్, లక్ష్మణ్ స్వాములు రిబ్బన్ కట్ చేసి ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించారు. ఈసందర్భంగా వినోద్ స్వామి అయ్యప్ప స్వాములకు అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా గురుస్వాములు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు బాసటగా ఉండేందుకు ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్లను లబ్దిదారులు సకాలంలో పూర్తి చేసుకోవాలన్నారు. వైరా ఎంఎల్‌ఏ రాందాస్ నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వాములు భూక్యా రవి, అజ్మీర సంపత్ స్వామి, బోడ అశోక్, అశోక్ స్వామి, వెంకట్‌చారి, మోతిలాల్, గుగులోత్ వీరేందర్, జె వీరేందర్, గోపాల్ స్వామి, గుణస్వామి, సంతోష్, సాగర్, బోడ ప్రతాప్, వీరు, సర్వన్, తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై దాడి




**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామ శివారు అడవి ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని, ఆ ప్రాంతంలో పేకాట ఆడుతున్నారని పక్కా సమాచంలో అన్నపురెడ్డిపల్లి ఎస్ఐ విజయ్ సింహారెడ్డి తన సిబ్బందితో వెళ్లి దాడి చేయగా పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులు పడ్డారు. వారి దగ్గర నుండి 4 సెల్ ఫోన్లు రూ 2500నగదు స్వాధీనం చేసుకొని, సెల్ ఫోన్లు నగదును సీజ్ చేశారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అసాంఘిక జూద క్రీడలను ఉపేక్షించేది లేదని, మండలంలోని మీ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగిన పోలీసులకి సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈకార్యక్రమంలో కానిస్టేబుల్ సురేష్, హోంగార్డు కృష్ణ పాల్గొన్నారు.

# గ్రామాల్లో అనుమతి లేకుండా చింత చెట్ల నరికివేత..!



**-సమాచారం అందించిన పట్టించుకోని ఫారెస్ట్ అధికారి**
**-మామూళ్ల మత్తులో కూసుమంచి ఫారెస్ట్ అధికారులు...?**
**-కూసుమంచిలో రెచ్చిపోతున్న అక్రమ కలప వ్యాపారులు**

**ప్రజాపక్షం/కూసుమంచి:** కూసుమంచి మండలంలో గత సంవత్సర కాలం నుండి అక్రమ కలప వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విస్తరిస్తున్నప్పటికీ ఫారెస్ట్ అధికారులు మాత్రం మాకు ఏమీ పట్టనట్టుగా మిన్న కూని ఉంటున్నారు. అందుకు ఉదాహరణగా గురువారం నాడు మండలంలోని ఓ గ్రామంలో అక్రమ చింతకర్రలోడు జరుగుతుందని కూసుమంచి డిఆర్ఓ, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ వెంకట రామారావుకు సమాచారం అందిస్తే సమాచారం అందించిన వారితో గురువారం నాడు మేము ఎవరం అందుబాటులో లేము ఓ చోట టేట చెట్లను కొలతలు తీస్తున్నామంటూ దానికి సంబంధించిన ఆనవాళ్ళు ఉంటే మరుసటి రోజు తప్పకుండా పట్టుకుంటామని సమాచారదారులకు ఫారెస్ట్ అధికారి హామీ ఇచ్చారు. మీరి శుక్రవారం నాడు కూసుమంచిలో గల ఓ అనుమానాస్పద సామిల్(కట్టే మిల్లు)పరిసర ప్రాంతానికి వెళ్లిన ఫారెస్ట్ అధికారి ఆ ప్రాంతంలో చింతకర్రను గుర్తించకపోవడం కొస మెరుపు.

### కూసుమంచి ఫారెస్ట్ అధికారుల్లో లీక్‌లు.....

కూసుమంచి మండలంలో జరుగుతున్న అక్రమ కలప వ్యాపారానికి సంబంధించిన విషయాలు వివరాలు ప్రభుత్వ అధికారులు అని నమ్మి సమాచారం అందించిన వారు చివరికి ఫలాయనం చిత్తగించడం తప్ప లేదు. అధికారుల్లో నిజాయితీ కొరవడంతో వారిలో ఎటువంటి నీతి కనిపించడం లేదనేది వారి అవినీతికి పరాకాష్టగానే మిగిలిందని చెప్పడంలో ఎటువంటి సదేహం లేదని గురువారం జరిగిన అక్రమ చింతకలప మిస్సింగ్ విషయమే తెలుస్తుంది. కూసుమంచి ఫారెస్ట్ అధికారుల్లో కొదరికి ఏదైనా సమాచారం పౌరులు ఇస్తే అక్రమ వ్యాపారులకు వారే సమాచారం అందించి అక్రమ కలప దొరకకుండా కథలు చెప్తున్నారనే విమర్శ ప్రజల్లో నుండి గాఢంగా వినిపిస్తుంది. ఇప్పటికైనా జిల్లా స్థాయి ఫారెస్ట్ అధికారులు కూసుమంచి ప్రాంతంలో పని చేస్తున్న అవినీతి ఫారెస్ట్ అధికారులను గుర్తించి సమాచారం అందించిన పౌరులకు వారి ప్రతిష్ట మర్యాదలు కాపాడాలని కోరుతున్నారు.

### మామూళ్ల మత్తులో కూసుమంచి ఫారెస్ట్ అధికారులు....

కూసుమంచి మండలంలోని కొన్ని గ్రామాలలో ఇటుక బట్టీలు నిర్వహిస్తున్న ప్రాంతంలో ఎక్కువగా చింత కర్ర అక్రమ కలప దందా నిర్వహిస్తున్నప్పటికీ అధికారులు ఇప్పటి వరకు చర్యలు తీసుకున్నట్లుగా జాడ లేదని తెలుస్తోంది, అధికారులకు చేతివాటం అందడం వల్లనే ఇటుక బట్టీలకు ఇంకా అనుమతి లేని చెట్ల నరికివేత పలు సామీల్లో అక్రమ కలప దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా నడుస్తుందని జనం విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులు మామూళ్ల మత్తు నుండి బయటికి రావాలని ప్రజలు కోరుతున్నారు.

### డిఆర్ఓ వెంకట రామారావు వివరణ...

కూసుమంచి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ వెంకటరామారావును ప్రజాపక్షం విలేఖరి చింత కర్ర నరికివేత అక్రమ కలప అనుమతి లేని చెట్ల నరికివేత విషయమై వివరణ కోరగా తమకు ఓ చోట చింత కర్ర లోడు అవుతుందన్న సమాచారం వచ్చిన మాట నిజమేనని, ఆ సమయంలో గురువారం మేము అందుబాటులో లేకపోవడం వేరేచో ఉన్నామని మరుసటి రోజు శుక్రవారం కూసుమంచిలో ఓ సామీల్ ప్రాంతం పరిశీలించగా ఎటువంటి చింత కర్ర కనిపించలేదని తెలిపారు.

# సింగరేణి కార్మికులకు సొంత ఇల్లు పథకం అమలు చేయాలి





**ప్రజాపక్షం/ఇల్లందు:** సింగరేణి కార్మికులకు సొంత ఇల్లు పథకం అమలు చేయాలని ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. తొలుత సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిఎం వీసం కృష్ణయ్యకు నాయకులు అందజేశారు. అనంతరం వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్‌లు మాట్లాడుతూ సింగరేణిలో మెడికల్ బోర్డు వెంటనే ఏర్పాటు చేసి, పాత విధానంలోనే ఇవ్వాలిడేషన్ నిర్వహించాలన్నారు. మెడికల్ ఫిట్ అయిన డిపెండెంట్లకు వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలన్నారు. సింగరేణి ఉద్యోగుల సొంత ఇల్లు పథకంను అమలు చేయాలని కోరారు. సమస్యలు పరిష్కరించాలని, లేకుంటే సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బొప్పిశెట్టి సత్యనారాయణ, బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి బానోత్ బాలాజీ, గుగులోత్ కృష్ణ, ఫిట్ కార్యదర్శులు నాదెండ్ల శ్రీనివాస్‌రెడ్డి, దాట్ల వేంకటేశ్వర్లు, నూనె శ్రీనివాస్, పి యుగేందర్, మాలోత్ హరిసింగ్, అజ్మీరా కిషోర్, కలవల సిద్దార్థ్, బొల్లెద్దుల శ్రీనివాస్, షేక్ సర్వర్, చెరుకు సారయ్య, చిక్కా శ్రీనివాస్, రామారావు, దాట్ల శ్రీకాంత్, పెరుగు వెంకటేశ్వర్లు, వెంకట్‌రెడ్డి, మంచిల వెంకటేశ్వర్లు, మురహరి, బాలాజీ, రంజిత్ కుమార్, సామల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/కూసుమంచి:** కూసుమంచిలోని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో శనివారం సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లు లేని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు, రైతులకు సహాయం, యువతకు ఉపాధి అవకాశాలు ఇవన్నీ సీఎం రేవంత్‌రెడ్డి తీసుకువస్తున్న మార్పుల సంకేతాలని పేర్కొన్నారు. పేదల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే సంక్షేమ పాలన రాష్ట్రంలో అమలవుతోందని తెలిపారు. ఈకార్యక్రమంలో కూసుమంచి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభకు విరాళాలు

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో ప్రజా ప్రదర్శన, బహిరంగ సభ జరగనున్న విషయం విధితమే. ఇది ఖర్చుతో కూడుకున్న కార్యక్రమం. దీని కొరకు కమ్యూనిస్టు పార్టీ నాయకులు, సభ్యులు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున విరాళాలను అందజేశారు. ఇప్పటి వరకు ఖమ్మంజిల్లా కార్యాలయానికి అందిన వివరాలను తెలియజేస్తున్నాం.

1. మహ్మద్ మౌలానా .... రూ.1,00000
2. బాగం హేమంతరావు ... రూ.1,00000
3. దండి సురేష్ ... రూ.1,00000
4. పుచ్చకాయల కమలాకర్ .... రూ.1,00000
5. కొండపర్తి గోవిందరావు ... రూ.1,00000
6. పోటు సక్కుబాయమ్మ ... రూ.10,000
7. ఏపూరి లతాదేవి... రూ.1,00000
8. కూనంనేని భరత్ ...రూ.1,00000
9. హనుమంతు రాము... రూ.1,00000
10. ఎస్‌కె జానిమియా...రూ.1,00000
11. ఎస్‌కె సాబీర్‌పాషా...రూ.1,00000
12. ముత్యాల విశ్వనాథం...రూ.1,00000
13. వాసిరెడ్డి మురళి...రూ.1,00000
14. బాగం మాధవరావు...రూ.1,00000
15. నహింఖురేషి...రూ.1,00000
16. ఉదయ్ భాస్కర్...రూ.1,00000
17.ఎండి అబీద్ హసల్...రూ.1,00000
18. వట్టికొండ మల్లికార్జునరావు...రూ.1,00000
19. అడుసుమల్లి సాయిబాబు...రూ.1,00000
20. ఏపూరి రవీంద్రబాబు...రూ.1,00000
21.మిడికంటి వెంకటరెడ్డి...రూ.1,00000
22.కర్నాటి భానుప్రసాద్...రూ.1,00000
23.రావెళ్ల వాసు...రూ.1,00000
24. లింగా వెంకటనారాయణ...రూ.1,00000
25. వాసిరెడ్డి సీతారామయ్య...రూ.1,00000
26. డాక్టర్ పారుపల్లి గోర్కి...రూ. 2,00000
27. వెంపటి సురేందర్ ... రూ.1,00000
28. ఆళ్ల రవీందర్ ... రూ.50,000
29. కొల్లి సీతయ్య... రూ.50,000
30. కొల్లి శ్రీనివాస్ ... రూ.50,000
31. తోట రామాంజనేయులు... రూ.25,000
32. గడల భాస్కర్ ... రూ. 25,000

విరాళాలను సేకరించి కార్యాలయంలో జమ చేసిన వారు.

1. బిజి క్లెమెంట్ (కార్పొరేటర్) రూ. 2,00000

సిపిఐ నగర సమితి ఖమ్మం
(ఎస్‌కె జానిమియా, మహ్మద్ సలాం,
మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి,
నూనె శశిధర్ ద్వారా ) రూ. 2,00000

3. ఖానాపురం హవేలీ శాఖ రూ.1,00000
(ఏనుగు గాంధీ, నానబాల రామకృష్ణ, జాకీర్, ఉపేందర్‌ల ద్వారా)

చింతకాని మండలం

1. దూసరి గోపాలరావు.... రూ.30,000
2. జమ్ముల జితేందర్‌రెడ్డి ....రూ. 37,000
3. పావులూరి మల్లికార్జున్... రూ. 25,000

కొణిజర్ల మండలం ...

1. దొండపాటి రమేష్, స్వర్ణ రమేష్ .... రూ.50,000
2. తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు .. రూ. 20,000
3. యామాల గోపాలరావు (వైరా).... రూ.10,000
4. మిడికంటి వెంకటరెడ్డి (ఖమ్మం రూరల్) .. రూ.2,50,000
5. బట్టు బాబు (ఖమ్మం రూరల్) రూ. 35,000
6. కూచిపూడి రవి (చింతకాని) రూ.50,000
7. బెజవాడ రవిబాబు (మధిర) రూ.30,000
8. యర్రాబాబు (వైరా) రూ.25,000
9. తోట రామాంజనేయులు (ఏఐటియుసి) రూ.23,500
10. శింగు నర్సింహారావు (ఏఐటియుసి) రూ. 16,000
11. సిహెచ్ సీతామహాలక్ష్మి (ఏఐటియుసి) రూ.10,000
12. రామాంజనేయులు, ఆనందరావు (బోనకల్) రూ.7,500
13. ఇటికాల రామకృష్ణ (ఏఐఎస్ఎఫ్) రూ.6,000

**-కోశాధికారి ఆహ్వాన సంఘం**